www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

మంగళవారం 08, జూన్ 2024 పేజీలు : 3

## రేషన్ కార్డుల దరఖాస్తులపై అయోమయం



**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** గత రెండు రోజులుగా రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులు, కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని వస్తున్న వార్తలపై నిజమేనా? కాదా..! అనే అయోమయానికి ప్రజలు గురవుతున్నారు. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్న రేషన్ కార్డుల అంశంపై సర్వత్రా ఆసక్తిగా చర్చ జరుగుతుంది. చాలా కాలంగా రేషన్ కార్డుల కోసం మిగతా2 లో..




## సీజనల్ వ్యాధులపై..



# అప్రమత్తంగా ఉండాలి

2లో..

### టీ.బీ. జాయింట్ డైరెక్టర్ రాజేశం

వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని టీ.బి జాయింట్ డైరెక్టర్ రాజేశంఅన్నారు. ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారులు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల తో టి.బి జాయింట్ డైరెక్టర్ రాజేశం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి జాయింట్ డైరెక్టర్ కు వివరించారు. వైద్యశాఖ అధికారులను, ఎంపీడీవోలను, పంచాయతీ సెక్రెటరీ లను వారి పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానకాలంలో మలేరియా, పైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు.

● భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/అక్షరం న్యూస్

## కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి

# సహజ వనరులు

- తెలుగు రాష్ట్రాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి
- కేంద్రం విభజన హామీలను నెరవేర్చాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్ లో ఉన్న సమస్యలకు ముఖ్యమంత్రుల సమావేశం తో శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) హనుమకొండ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఆదివారం బీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఉట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చాడ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న తెలుగు రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకుని సమావేశం కావడం హర్షనీయమని, ఇప్పటికైనా పూర్తి స్థాయిలో అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన భాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉందన్నారు. తెలంగాణకు రావాల్సిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, యువతకు ఉపాధికి భారీ పరిశ్రమలు లాంటి హామీలు అమలు చేయాలన్నారు. తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, బొగ్గు గనులను మిగతా2 లో..




- ది కేవ్ క్లబ్ లో చిందేస్తూ గుప్పున గుంజారు
- నైట్ పార్టీలో డ్రగ్స్ కలకలం
- మాదాపూర్ డిసిపి వినీత్ వెల్లడి

# డ్రగ్స్ కేవ్..

2లో..

**శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ న్యూస్ ప్రతిని:** ఖాజాగూడలో ది కేవ్ క్లబ్ లో నైట్ పార్టీలో డ్రగ్స్ కలకలం నైట్ పార్టీపై నార్కోటిక్ బ్యూరో మెరుపుదాడి.! పోలీసుల అదుపులో 24 మందితో పాటు డీజే ఆపరేటర్ పట్టుకున్న వారిలో విద్యార్థులు, సాఫ్ట్ వేర్ ఇంజనీర్లే. ఖాజాగూడలో ది కేవ్ క్లబ్ లో నైట్ పార్టీలో డ్రగ్స్ కలకలం రేపింది. నైట్ పార్టీపై నార్కోటిక్ బ్యూరో పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. గంజాయి సేవించిన 24 మంది తో పాటు డీజే ఆపరేటర్ ను పట్టుకున్నారు. ఖాజాగూడలో ది కేవ్ క్లబ్ నిర్విహిస్తున్నారు. అయితే ది కేవ్ క్లబ్ నైట్ పార్టీలో డ్రగ్స్ పార్టీ జరుగుతుందని విశ్వసనీయం సమాచారం పోలీసులకు అందింది.

- గిరిజనుల ప్రకృతి ఆరాధనే సీత్లా
- బంజారాల సంస్కృతీ - సీత్లా భవాని పండుగ
- బంజారాలు ఎంతో పవిత్రంగా జరుపుకునే మొదటి పండుగ సీత్లా
- సీత్లా పండుగ రోజును సెలవు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్న గిరిజనులు

## ప్రకృతిని పూజించే పండుగ..

# సీత్లా పండుగ

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** పశు సంపదకు గాలికుంటు వ్యాధి రాకుండా, పశు సంపద బాగా వృద్ధి చెందాలని, వర్షాలు కూరవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రకృతి కరుణించాలని, తండ ప్రజలందరిని దేవత సల్లగా ఉండేలా మిగతా 2 లో..



## కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సాయి శంకర్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 07 అక్షరం న్యూస్ :** కమాన్ పూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బండ సాయి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కమాన్ పూర్ కే ఎన్ ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి జిల్లా టియుడబ్ల్యుజే అధ్యక్షుడు బుర్ర సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సాయి శంకర్ ను నియమించు కొన్నారు. ప్రధాన కార్యదర్శిగా మల్యాల సురేష్ గౌడ్, కోశాధికారిగా బాలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్, జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ గౌడ్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ దండే కృష్ణ, ఆరేపల్లి శంకర్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్







**శేరిలింగంపల్లి జులై 7 అక్షరం న్యూస్ ప్రతినిధి:** శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ లోని శ్రీనివాస ఆనందం ఆపాపర్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యలపై శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. స్థానికవాసులు కాలనీలోని సమస్యలను కార్పొరేటర్ కి విన్నవించగా పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన డ్రైనేజీ సమస్యలను సత్వరమే చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులతో ఫోన్ లో స్వయంగా చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..సీసీ రోడ్డు వేసే సమయంలో స్థానిక వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. రైన్ వాటర్ రోడ్ల పై నిల్వకుండా డ్రైనేజీ లో కలిసే విధంగా తగు చర్యలు తీసుకుని క్రమబద్ధీకరణ చేయిస్తానని హామీ ఇచ్చారు. శేరిలింగంపల్లి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కృష్ణ రెడ్డి, శ్రీనివాస ఆనంద అపార్ట్మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శర్మ, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, జనరల్ సెక్రటరీ ప్రీతం, ట్రెజరర్ నిశాంత్, రెసిడెంట్స్ శ్రీలక్ష్మి, మీర, ప్రతాప్ రెడ్డి, కె పి రావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తాం

**- టియూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్**





**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 07 అక్షరం న్యూస్:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని టియూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్ అన్నారు. ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగునూరి శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని అన్నారు. వివిధ వర్గాల సమస్యలు పరిష్కారం అయినప్పటికీ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని అన్నారు. 10 ఏళ్ల తర్వాత జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అనుకూలంగా ఉన్నట్లు కనబడుతుందని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ 200 గజాల ఇండ్ల స్థలాలతో పాటు, ప్రత్యేక కోటా కింద ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ పలు తీర్మానాలను చేసింది. జిల్లాలో ఉన్నటువంటి జర్నలిస్టులందరికీ 200 గజాల ఇళ్లస్థలతో పాటు, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలందరికీ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లుగానే, జర్నలిస్టులందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే జర్నలిస్టులు పనిచేసే వృత్తి ప్రమాదకరమైందని, ఈ నేపథ్యంలో జర్నలిస్టులందరికీ రైతు బీమా వలే 10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్నటువంటి హెల్త్ కార్డులకు భిన్నంగా, ప్రత్యేకంగా జర్నలిస్టులందరికీ 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంలో అవసరమైతే జర్నలిస్టుల పరంగా చెల్లించే ప్రీమియం లో తాము భాగస్వాములు అవుతామని చెప్పారు. జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని, ఎవరు కూడా ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రభుత్వ పరంగా మనకు రావాల్సిన హక్కులను సాధించి తీరుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు వంశీ దయానంద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్, గాండ్ల శ్రీనివాస్, దాడుల నివారణ కమిటీ చైర్మన్ సిపెల్లి రాజేశం, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు అశోక్, పాలకుర్తి విజయ్ కుమార్, పోతరాజు సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, కోశాధికారి పెండ్యాల రామ్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్, సంయుక్త కార్యదర్శి బాలసాని రాజయ్య, కె ఎస్ వాసు, జక్కని సత్యనారాయణ, సురభి శ్రీధర్, కె చంద్రమోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె బాలయ్య, బాల శివప్రసాద్, గిరవేణ రాకేష్, జ్యోతుల ప్రవీణ్, మహేందర్ రెడ్డి, జల్లి శంకర్, కే ఎల్ మూర్తి యాదవ్, ఆరెల్లి మల్లేష్, ఆకుల రమేష్, దబ్బేట శంకర్, గడ్డం రవీందర్, శ్యామ్, పెద్దపల్లి, మంథని, ధర్మారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకింది చంద్రమౌళి, అంకరి కుమార్, తిరుపతి రెడ్డి, కమాన్ పూర్ కూర ప్రెస్ క్లబ్ సభ్యులు బండ సాయి శంకర్ జబ్బర్ ఖాన్ మల్యాల సురేష్ గాదే బాలయ్య దండే కృష్ణ ఆరెపల్లి శంకర్ పాల్గొన్నారు.

# గుల్మోహార్ కాలనీ పార్క్‌లో మంచి నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



**- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి జులై 7 అక్షరం న్యూస్ ప్రతినిధి :** హెచ్ ఎస్ బి సి ఇండియా, ది సోషల్ ల్యాబ్ యునైటెడ్ ముంబై వారి సౌజన్యంతో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ కాలనీ పార్క్ లో బోర్ వాటర్ ను శుద్ధిచేసి కాలనీ అవసరాలకు, పార్క్ లో వాకింగ్ కు వచ్చే వారు వాడుకునేందుకు వీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ( మంచి నీటి శుద్ధి కేంద్రం) ను కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా కాలనీ వాసుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గుల్ మోహర్ పార్క్ లో బోర్ వాటర్ ను శుద్ధిచేసి కాలనీ అవసరాలకు వాడుకునేందుకు వీలుగా పార్క్ కు వచ్చే వారి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంట్ ( మంచి నీటి శుద్ధి కేంద్రం) ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, గుల్ మోహర్ పార్క్ కాలనీ వాసులు ఎంతో వినూత్నంగా ఆలోచించి అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటూ ఇతర ఇతర కాలనీ లకు ఆదర్శముగా నిలుస్తారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎల్ సంస్థ ప్రతినిధి కాశీ విశ్వనాథం, యుబిడి డైరెక్టర్ విక్రమ్ చంద్ర మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్ ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ గుల్ మోహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం , జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ రఘు రాము, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ చారి, సభ్యులు పెంటోజీ, శేఖర్ రావు, రాణి విక్టోరియా, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీధర్ రెడ్డి, కృష్ణ చారి, చలమరెడ్డి , అలీఖాన్, షేక్ రాజా, భేరి రాంచందర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.